
RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 04 బుధవారం సంపుటి : 28 సంచిక : 212


2లో

## అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ముత్తుముల

# అధికారులే దొంగలయ్యారు..!

## ఎన్నికల నిధులను పంచేసుకున్నారు...!!




(అగ్ని ప్రతినిధి, యర్రగొండపాలెం) : ఎర్రగొండపాలెం రెవిన్యూ కార్యాలయంలో అధికారులే దొంగలు అయ్యారు.ఒక రూపాయి దొంగతనం చేస్తే చిల్లర దొంగలు అంటారు. మరి అధికారులే దొంగలు గా మారి కోట్ల రూపాయలను కొల్లగొడితే వారిని గజదొంగలంటారేమో....? ఎన్నికల విధులకు సంబంధించి రెండు కోట్ల పైచిలుకు నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఎన్నికల సమయంలో బాధ్యులుగా ఉన్న తాసిల్దార్ 59 లక్షల వరకు డ్రా చేసి ఉన్నారు. అనంతరం ఆయనకు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరగడంతో కొద్ది రోజుల పాటు విధులకు దూరంగా ఉన్నారు. అప్పుడే కార్యాలయంలో ఉన్న దొంగలంతా ఏకమయ్యారు. నీకు ఇంత నాకు ఇంత అన్న రీతిలో అడ్డగోలుగా నకిలీ బిల్లులతో డ్రా చేసుకున్నారు.కార్యాలయంలో బాధ్యులుగా ఉన్న కొందరు తహసిల్దార్లు లీవ్ లో ఉన్న సమయంలో లక్షలు డ్రా చేస్తే మరికొందరు అప్పనంగా నిధులు డ్రా చేసుకుని ఉన్నారు. మరి నియోజకవర్గంలో ఎన్ని షామియానాలు వేశారు? ఎంతమందికి భోజనాలు పెట్టారు ? ఎవరికి అర్థం కాని విషయం. ఇక పుల్లలచెరువు నుండి వచ్చిన మరో అధికారి వెంటనే 29 లక్షలను డ్రా చేసుకున్నారు. అది కూడా అదే రీతిలోనే భోజనాలు, షామియానాలు ఖర్చు చేసినట్లు చూపిస్తూ,వారి వద్ద నుండి నకిలీ బిల్లులు పొంది వారికే వారి అకౌంట్లోనే డబ్బులు వేస్తూ తదనంతరం వారికి రూపాయి బిళ్ళ ఇవ్వకుండా పక్కాగా సక్కగా వెళ్ళిపోయారు. ఈ విషయాలన్నీ సమాచారం రూపేన బయటికి వస్తున్నాయని భయంతోనే సమాచారం కట్టిన వారికి సైతం సమాచారం ఇవ్వకపోవడం ఎర్రగొండపాలెం రెవిన్యూ అధికారులకు మాత్రమే చెల్లుతుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులపై చర్యలు చేపట్టాలని అప్పనంగా నిధులను దిగమింగిన రెవెన్యూ దొంగల పై విచారణ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

2లో

# విద్యుత్ శాఖ లో...

# పైసా వసూల్....!

## - వసూళ్ల పర్వం పరిష్కారానికి నోచుకోని సమస్యలెన్నో...?



అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 3):మండలంలో చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు,మరమ్మతుకు నోచుకోని ట్రాన్స్ ఫార్మర్లు, ప్రమాదకర లైన్ల తో మృత్యువాత పడిన మూగ జీవాలు.అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన అమాయకులు. ఏళ్ల తరబడి నిరీక్షించినా అందని పరిహారం. ఏదైనా సమస్య వచ్చి సిబ్బంది వద్దకు వెళితే ఆమ్యామ్యాలు ముట్ట చెప్పనిదే పని కావడంలేదు.వెరసి మండలంలో ట్రాన్స్కో నిర్లక్ష్యంతో ఇటు రైతులు, అటు సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా, పరిష్కారం చూపడం లేదని ఆరోపిస్తున్నారు. పెద్దారవీడు మండల విద్యుత్ శాఖలో నెలవారీ

2లో

## నియోజకవర్గ సమస్యలపై పోరాడతా



### - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 3): పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా మీఅడుగు జాడలలో నడుస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలో జరుగుతున్న స్థితి గతులను ఆయనకు వివరించారు.

2లో

## అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ముత్తుముల

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 3): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజక వర్గంలోనిసెరికల్చర్, హార్టీకల్చర్, అగ్రికల్చర్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని గ్రామాల్లో నమోదైన వర్షపాతం, వర్షాలు, వరదల ఉధృతి వలన నష్టపోయిన పంటల వివరాలు సేకరించి, రైతులకు పంట నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఉద్యానవన పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, రైతాంగానికి ప్రభుత్వం కల్పించే అవకాశాలను క్షేత్ర స్థాయిలో తెలియ చేయాలన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్న ఎన్డీయే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ డీ ఏ బాలాజీ నాయక్, సెరికల్చర్ టీపీవో పాండురంగా రెడ్డి, హార్టికల్చర్ హెచ్.ఓ లు శ్వేతా, విష్ణు ప్రియ, రెవిన్యూ ఏ ఎస్ ఓ మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ లో...పైసా వసూల్....!

**మొదటి పేజీ తరువాయి**

జీతం కన్నా గీతం ఎక్కువగానే ఉంటుంది.చేయి తడపనిదే పని కాదన్న విమర్శ లు వినిపిస్తున్నాయి.మండలంలో ట్రాన్స్కో విభాగంలో ఒక్కో మీటర్ కనెక్షన్కు రూ.500 నుంచి రూ. 1000 వరకు వసూలుచేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.నూతనంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరైతే చాలు కాసుల పంటే. కాంట్రాక్టర్ల ద్వారా తమకు రావాల్సిన పర్సంటేజీలను అధికారులు వసూలు చేసుకుంటున్నారు.మామూళ్ల మత్తులో జోగుతూ పనిలో నాణ్యతకు తిలోదకాలిచ్చి కాంట్రాక్టర్లకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో సహకరిస్తూనే ఉన్నారు.ఈ శాఖలో మార్పు తెచ్చేందుకు ఉన్నతస్థాయి అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అవినీతి, అక్రమాలు యథేచ్ఛగా జరుగుతూనే ఉన్నాయి. పనికో రేటు చెప్పి ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. విద్యుత్ ఉద్యోగులు పనిచేస్తున్న ప్రాంతంలోనే వినియోగదారులకు ఎక్కడా అమలు కావడంలేదు. విధులు నిర్వహించే గ్రామాలకు సుమారు 20 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉండే పట్టణాలకు పరిమితం అవుతున్నారు. వీరంతా చుట్టపు చూపుగా వచ్చి వెళ్తూ తమ బినామీ లతో పనులు చక్క బెట్టి నెలవారీ జీతభత్యాలను దర్జాగా తీసుకుంటున్నారు. రాత్రి వేళలో కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడితే వినియోగదారులకు నిరీక్షణ తప్పడం లేదు. యూనియన్ ప్రాబల్యం ఉన్నతాధికారులపై ఎక్కువైన నేపథ్యంలో అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు వెనకాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### ఇంట్లోనే విద్యుత్ స్తంభం....! పట్టించుకోని అధికారులు

పెద్దారవీడు మండలంలోని బీ.చేర్లో పల్లె గ్రామంలో ఇంట్లోనే విద్యుత్ స్తంభం ఉంది. పది సంవత్సరాల క్రితం ఇల్లు కట్టుకున్నారు. అప్పటికి స్తంభం ఇంటి పక్కన ఉండేది. కాలక్రమేన అవసరాల నిమిత్తం ఇంటి ముందు ఉన్న ఖాళీ ప్రదేశంలో రేకులతో షెడ్డు నిర్మించుకున్నారు. నిర్మాణం చేపట్టే ముందు ఎన్నో మార్లు విద్యుత్ అధికారులకు,ప్రచార మాధ్యమాల ద్వారా తెలియ జేసినా వాళ్లు ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రమాదం అని తెలిసి కూడా విధి లేని పరిస్థితుల్లో రేకులతో పాక వేసుకుని జీవిస్తున్నారు.ఈ విషయమై విద్యుత్ ఏఈ లైన్ మాన్ ను వివరణ కోరగా సమస్య తమ దృష్టికి వచ్చిందని, ఆ ప్రదేశంలో ఇంటి కంటే ముందే అక్కడ స్తంభం ఉందని, దానిని మార్చాలంటే సుమారు తొమ్మిది స్తంభాలపై ఉన్న వైర్లను మార్చాలని చెప్పారు. అలాగే పొలంలో మెయిన్ వైర్ తెగి 15 రోజులు అవుతున్నా లైన్మేన్ అదిగో ఇదిగో అంటూ పబ్బం గడుపుతున్నారు అని బాధితులు వాపోతున్నారు. ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేసి రైతుల ముక్కు పిండి వసూలు చేస్తున్నారని గ్రామస్తులు ధ్వజమెత్తారు. దీనిని బట్టితెలిసిన నీతి ఏందంటే ఆ స్తంభం, మెయిన్ వైర్ మారిస్తే మాకు వచ్చే ఉపయోగం ఏమి లేదు... అనే చందంగా విద్యుత్ లైన్మేన్ వ్యవహరిస్తున్నారు అని..!

## నియోజకవర్గ సమస్యలపై పోరాడతా

**మొదటి పేజీ తరువాయి**

నియోజక వర్గంలో జరుగుతున్న అవకతవకలపై నిత్యం పోరాటం చేస్తున్నానని,నమ్ముకున్న కార్యకర్తలను మోసం చేసే పరిస్థితి మనకు లేదు, రాదు అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలాఇప్పటికే చర్యలు చేపట్టినట్లు మాజీ ముఖ్యమంత్రి కి తెలియజేశారు. తెదేపా అధికారం చేపట్టిన నాటి నుండి నియోజకవర్గంలో క్షేత్ర సహాయకులు, డీలర్లు ముఖ్యంగా దశాబ్దాల కాలంగా బాధ్యులుగా ఉన్న వారిని తొలగించడానికి కూడా ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. వాటిని అడ్డుకోవడానికి ఈపాటికి తాను తగిన చర్యలు చేపట్టినట్లు వివరించినట్లు సమాచారం.నమ్ముకున్న కార్యకర్తలను అన్యాయం చేయడం పార్టీ విధి విధానం కాదని అందుకే వారిఅభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తానని భవిష్యత్తులో సైతం ఎర్రగొండపాలెం నియోజకవర్గ భారీ మెజార్టీల గెలుపొందడానికి తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన మాజీ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చినట్లు సమాచారం. జగన్ ను కలిసిన వారిలో పలువురు మండల నాయకులు కూడా ఉన్నారు.

## ఆహార పాకెట్స్ పంపిణీ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 3):ప్రకాశం జిల్లా నుండి విజయవాడకు మంగళవారం సుమారు ఒక లక్షా 20 వేల ఆహార ప్యాకెట్లు దాతల సహకారంతో పంపించేందుకు జిల్లా యంత్రాంగం అన్నీ చర్యలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఏ 1 కన్వెన్షన్ సెంటర్, బచ్చుల బాలయ్య కళ్యాణ మండపంలో ఆహార పాకెట్స్ ను పంపేందుకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మంగళవారం ఉదయం పరిశీలించి, అధికారులకు సూచనలుచేశారు. తొలుత జిల్లా కలెక్టర్ ఏ 1 కన్వెన్షన్ సెంటర్ ను సందర్శించి విజయవాడకు పంపుటకు సిద్ధం చేస్తున్న ఆహార పాకెట్స్ ను పరిశీలించి ఆహారంను స్వయంగా తిని చూశారు. సకాలంలో వరద బాధితులకు ఆహార పాకెట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



## విజయవాడ వరద బాధితులకు ఆహారం సరఫరా

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 3): జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, తహశీల్దార్ చిరంజీవి ఆద్వర్యంలో మార్కాపురం నుంచి విజయవాడ వరద బాధితుల కోసం 30 వేల పులిహోర ప్యాకెట్లు తరలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడలో పలు ప్రాంతాలు ముంపుకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమ వంతు సాయంగా మార్కాపురం నుంచి మంగళవారం ఉదయం ఆహారం తరలించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఆహార పంపిణీ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల




అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 3):విజయవాడలో కురుస్తున్న భారీ వర్షాలు వరదలు కారణంగా ఇబ్బంది పడుతున్న విజయవాడ ప్రజలు కోసం ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో ఒంగోలు నుండి 30 వేల మందికి పులిహోర, 20 వేల వాటర్ బాటిల్స్, 15 వేల బిస్కెట్ పాకెట్స్ 3 లారీ లలో జెండా ఊపి విజయవాడ కు పంపడం జరిగినది.ఈ సందర్బంగా జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ ఎత్తున సంభవించిన వరదలతో ముంపు బాధితులు పడుతున్న ఇబ్బందులను చూసి చాలా బాధ కలిగింది.వరద బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు తనను ఎంతో బాధకు గురి చేశాయని ,బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సాయం లో తన వంతుగా భాగస్వామి అయ్యేందుకు ఈ సహాయం చేయడం జరుగుతుంది అని తెలిపారు.వారిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో పాలు పంచుకునేందుకు ఈ మేరకు సహాయం చేయుటకు తాను ముందుకు రావడం జరిగిందని ఇలాంటి విపత్తు సమయంలో అందరూ ముందుకొచ్చి సహాయం చేయాలని దామచర్ల జనార్దన్ కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, నగర పార్టీ నాయకులు,మహిళా నాయకులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీధులలో వర్షపు నీరు నిలవకుండా చర్యలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్3): ఇటీవల రెండు రోజుల పాటు కురిసిన వర్షానికి నీరు ఎక్కడికి అక్కడ నిలవడం వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వై పాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ఎర్రగొండపాలెం పట్టణంలోని మార్కాపురం వెళ్లే మెయిన్ మెయిన్ రోడ్ లో డ్రైనేజీ కాలువలలోని పూడికను పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్ రెడ్డి తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం లోఉన్న అన్ని డ్రైనేజీ కాలువలలో మంగళవారం నుండి పది రోజులపాటు తీయిస్తున్నట్లు తెలిపారు.

## ఆకతాయిల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి గస్తీ ఏర్పాటు చేయాలి




### - ఎస్సై ని కలిసిన ఎర్రగొండపాలెం పి టి ఎల్ యు నాయకులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 3): ప్రవేట్ టీచర్స్ ,లెక్చరర్ల యూనియన్ నాయకులు యర్రగొండపాలెం కు నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ చౌడయ్య ను కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పి టీ ఎల్ యు నాయకులు ఎర్రగొండపాలెం లో ఉన్న పాఠశాలలు, కళాశాలల వద్ద గస్తీ నిర్వహించాలని, ఈవ్ టీజింగ్, ఆకతాయిల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, పట్టణంలో కొన్ని ప్రధాన సెంటర్ల లో పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని కోరారు. కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై చౌడయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పి టి ఎల్ యు అధ్యక్షులు గుమ్మా రాజయ్య, మండల పి టి ఎల్ యు అధ్యక్షులు నానా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మండ్ల సురేష్ బాబు, కార్యదర్శి అబ్దుల్లా, కోశాధికారి బాజి, గౌరవ సలహాదారులు కుల్లాయప్ప, నాయకులు శేషయ్య, మురళి, బాల వీరయ్య , సంపత్ పాల్గొన్నారు.

## పైర్లను పరిశీలించిన వ్యవసాయాధికారి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం ( సెప్టెంబర్ 3): మండలంలోని గంజి వారి పల్లి, వీరభద్రాపురం, బోయలపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న కంది ,మిరప,ప్రత్తి పైర్లను మంగళవారం యర్రగొండపాలెం క్షేత్రస్థాయి లో మండల వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా వ్యవసాయ అధికారి వర్షం ద్వారా పొలాలలో ఎక్కడైనా నీరు నిలబడి ఉంటే కాలువలు తీసి వాటిని బయటికి పారే విధంగా చేయవలెనని తెలిపారు. అదే విధంగా ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులను రైతులు సాగుచేసిన ప్రతి పంటను సర్వే నెంబర్ వారీగా పొలానికి వెళ్లి పంట నమోదు చేయవలెనని తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో వ్యవసాయ అధికారి తో ఏ ఈవో మాల్యాద్రి రెడ్డి , వి ఏ ఏ లు మీరావలి ,రమేష్ ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పోలీసు అధికారులను మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు







అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్3):యర్రగొండపాలెం సి ఐ, ఎస్సై లుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ప్రభాకర్ రావును, ఎస్సై చౌడయ్యలను టిడిపి నాయకులు  మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సిఐ, ఎస్సైలను పూల దండలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో శాంతి భద్రతల సమస్యలను పై దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేగినాటి శీను, ఒంగోలు ఆది రెడ్డి, గోళ్ళ సుబ్బారావు, చంటి, ఎంపీటీసీ ఎల్లయ్యా, చిన్న వీరయ్యా, మాగులూరి వెంకటేశ్వర్లు, చేదురి కిషోర్, తోట ఆనంద్, చేకూరి నాగరాజు,అనుమాల శెట్టి సుబ్బారావు, కేసనపల్లి మల్లికార్జున, నెమలపూరి సురేష్, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లలో పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించాలి



- సిడీపీఓ సుశీలా దేవి

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 3): మార్కాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టులో సి డి పి ఓ సుశీల దేవి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. సిడిపివో మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి సెంటర్ లో సెప్టెంబర్ నెల మొత్తం పౌష్టిక ఆహార మాసోత్సవాలు నిర్వహించి తల్లిదండ్రులకు తక్కువ పోషణ తో ఎక్కువ పౌష్టిక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ బి సుశీల దేవి, ఐటిసి ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటరావు,మార్కాపురం సూపర్వైజర్లు ఎం బుజ్జి, రవికుమారి, సలోమి, అరుణకుమారి, కృష్ణవేణి, రమాదేవి, వాసవి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయంసీ లో ఉన్న గోవులను పరిశీలించిన ప్రజా సంకల్ప వేదిక సభ్యులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 3): స్థానిక మార్కెట్ యార్డ్ లో ఉన్న 86 గోవులు, ఎద్దులను  ప్రజా సంకల్ప వేదిక సభ్యుల బృందం మంగళవారం పరిశీలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నెల రోజుల క్రిందట అక్రమంగా గోవధ శాలలకు తరలిస్తున్న  86 గోవులను గిద్దలూరు బీజేపీ నాయకులు ఆపి స్థానిక పోలీసుల సహాయంతో గిద్దలూరు మార్కెట్ యార్డులో తాత్కాలికంగా సంరక్షిస్తున్నారు. ఆ గోవులు, ఎద్దులను స్థానిక నిరుపేద రైతు (పశు పోషకులకు) సంబంధిత అధికారులు కుటుంబానికి ఒకటి చొప్పున ఉచితంగా పంపిణీ చేస్తే, అటు పేద రైతులకు ఇటు గోవులకు మంచి జరిగే అవకాశం ఉంటుందని, ఈ విషయంపై అందరూ ఆలోచించాలని ప్రజా సంకల్ప వేదిక సభ్యులు తెలిపారు.



## వినాయక విగ్రహాల ఏర్పాటు నిమజ్జనానికి అనుమతి తప్పనిసరి

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 3): జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైన వారి వార్డుల్లో, బజారు లలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు, నిమజ్జనానికి పట్టణ పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మార్కాపురం పట్టణ ఎస్ఐ సైదుబాబు ప్రజలకు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని, ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర (ఎన్ ఓ సి) పత్రం తీసుకోవలసి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించిందని, మార్కాపురం మండలంలో ఎవరు గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకున్నా సింగిల్ విండో క్లియరెన్స్ తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం 7995095800 నెంబర్ కు వాట్సప్ లో హాయ్ అని మెసేజ్ పంపితే సింగిల్ విండో క్లియరెన్స్ కోసం విధివిధానాలను వారు మీకు పంపుతారనిఎస్సై తెలిపారు. కావున వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసే వారందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పండుగను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై సైదుబాబు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే   only soft copy

# ఉపాధ్యాయులే విద్యార్థులు గా అంబరాన్నంటిన క్రీడోత్సవాలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 3):సెప్టెంబర్ 5(ఉపాధ్యాయ దినోత్సవం)డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించినట్లు యం ఇ ఓ పి.ఆంజనేయులు తెలిపారు. మొదటి రోజు క్రీడా కార్యక్రమాలలో పురుషుల విభాగంలో, కబడి , క్రికెట్ , షటిల్ , షాట్ పుట్ , జావలిన్ త్రో , పరుగు పందెం , లాంగ్ జంప్ మొదలైన పోటీలు నిర్వహించారు.క్రీడలను ప్రారంభిస్తూ యం ఇ ఓ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యత తెలిపే ఉపాధ్యాయులే నేడు విద్యార్థులు గా మారి ఆటలలో పాల్గొనటం అభినందనీయమన్నారు. క్రీడలు దేహదారుఢ్యానికే గాక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయనీ, ప్రతీ ఒక్కరూ క్రీడలకు కొంత సమయం కేటాయించు కోవాలనీ ఆరోగ్య భారత్ కు దోహదపడాలనీ పిలుపు నిచ్చారు. క్రీడలను ప్రారంభించిన మరో యంఇఓ మల్లూ నాయక్ మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక వాతావరణం,నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయనీ, అందరూ ఆటలు ఆడటం తప్పక అలవాటు చేసుకోవాలనీ పిలుపునిచ్చారు. యంఇఓ ఆంజనేయులు ఉపాధ్యాయుల కేరింతల మధ్య క్రికెట్ సిక్స్ కొట్టి ఔరా ! అనిపించగా, మల్లూనాయక్ కబడ్డీ లో మంచి పాయింట్లు సాధించి జోష్ నింపారు. పి ఈ టీ మత్తయి క్రీడా పోటీలకు అంపైర్ గా వ్యవహరించారు.బుధవారం రెండవరోజు మహిళా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు యంఇఓ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల హెచ్ యం రమాదేవి, పి ఈ టీ మత్తయి, యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం విరాళాలు



అగ్ని న్యూస్,అమరావతి (సెప్టెంబర్3): విజయవాడ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ కు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు చేతుల మీదగా వరద బాధితులకు సరస్వతి కాలేజ్ అధినేత ఏ వి రమణారెడ్డి ఏడు లక్షల రూపాయలు, మేదరమిట్ల సుబ్బయ్య ఒక లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి వరద బాధితులకు అండగా ఉండాలని కోరారు.

# అపుస్మా ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం 50 వేల విరాళం



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 3): వరద బాధితుల కొరకు మార్కాపురం నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల నుండి విరాళాలు సేకరించి జిల్లా విద్యాశాఖాధికారి డి.సుబద్రాదేవీ కి 50 వేలరూపాయలు అందజేశారు .వరద బాధితులను ఆదుకోవడానికి అపుస్మా ఆధ్వర్యంలో విరాళాలు అందించిన ప్రతీ ఒక్క ప్రైవేట్ స్కూలు మేనేజ్మెంట్ వారికిధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ అపుస్మా యూనిట్ అధ్యక్షులు జి విమల్లికార్జున రెడ్డి,సెక్రటరీ పి ప్రకాశరావు, కోశాధికారి పి వి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వం నమోదు చేసుకోండి



అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 3): మండల కేంద్రం తర్లుపాడు గ్రామంలో మండల బిజెపి ఇంచార్జి బొంతల కృష్ణ, మండల అధ్యక్షులు గాయం లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. 8800002024 కు మిస్డ్ కాల్ ఇచ్చి బీజేపీ సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు ఏర్వ బలరాంరెడ్డి, బొప్పరాజు కేశవ,మాదాల కోటేశ్వరరావు, కాకర్ల నాగలక్ష్మి, చెక్కా బాలరంగం తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కొరకు గిద్దలూరు అపుస్మా లక్ష విరాళం



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 3):విజయవాడ వరద బాధితుల కోసం అపుస్మా ఆధ్వర్యంలో నియోజకవర్గ ఆరు మండలాల ప్రైవేట్ పాఠశాలల నుండి విరాళాలు సేకరించి మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి డి.సుబద్రాదేవీ కి లక్షరూపాయలు అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విరాళాలు అందించిన ప్రతీ ఒక్క ప్రైవేట్ స్కూలు మేనేజ్మెంట్ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ అపుస్మా తరపున పి.సుధీర్ కుమార్ రెడ్డి, జెడ్.చంద్రశేఖర్, కె గణేష్ యాదవ్, షేక్ అచ్చుకట్ల ఖాజావలి, పి.మణిచైతన్య తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఏలూరి లక్ష్మి దేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 3):ఇటీవల పెద్దారవీడు మండలంలో కొత్తపల్లి గ్రామంలో నీటి కుంటలో పడి ముగ్గురు విద్యార్థులు దుర్మరణం పాలైన సంఘటన తెలిసిందే. ఈ సమాచారం అందుకున్న పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి మంగళవారం సాయంత్రం కొత్తపల్లి గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మృతి చెందిన అరవిటి ఏడుకొండలు, కొత్తపల్లి శివ ప్రసాద్ ఆచారి, కొత్తపల్లి మన్ను ఆచారి ల కుటుంబ సభ్యులకు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరి రూ 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ఈతకు వెళ్లి చిన్న పిల్లలు మృత్యు వాతకు గురికావడం విషాదకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. మండల టిడిపి సీనియర్ నాయకులు గొట్టం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన పిల్లల కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజక వర్గ బిజెపి ఇన్చార్జి పీవి కృష్ణారావు,పెద్దారవీడు, పెద్ద దోర్నాల మండలాల బిజెపి అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వినాయక విగ్రహాలు ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి

అగ్ని న్యూస్,యరగొండపాలెం (సెప్టెంబర్ 3): జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైన వారి వార్డుల్లో, బజారులలో వినాయకుడు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే,నిమజ్జనంకు పట్టణ పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని యర్రగొండపాలెం ఎస్ఐ చౌడయ్య ప్రజలకు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని,ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పంచాయతీ శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర (ఎన్ ఓ సి) పత్రం తీసుకోవలసి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించినదని, యర్రగొండపాలెం మండలంలో ఎవరు గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకున్న సింగిల్ విండో క్లియరెన్స్ తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం 7995095800 నెంబర్ కు వాట్సప్ లో హాయ్ అని మెసేజ్ పంపితే సింగిల్ విండో క్లియరెన్స్ కోసం విధివిధానాలను వారు మీకు పంపుతారని ఎస్సై చౌడయ్య తెలిపారు.



# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి




## - ఎస్ఐ మాధవరావు

అగ్ని న్యూస్,కొనకనమిట్ల(సెప్టెంబర్ 3): విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని కొనకనమిట్ల ఎస్సై వ రాధవరావు సూచించారు. మంగళవారం ఆయన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల లో విద్యార్థులతో సమావేశం నిర్వహి ంచారు. పాఠశాల ఆవరణలో మంచి స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పవలసిన అవసరం ఉందని ఉపాధ్యాయుల కు తెలిపారు. ఎవరైనా చెడు అలవాట్లకు లోనయి ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.విద్యార్థులు పొగ త్రాగడం, మద్యం సేవించడం, సెల్ ఫోన్ లో తప్పుడు వీడియోలు చూడడం మంచి పద్ధతి కాదు అని స్పష్టం చేశారు తప్పు చేసిన తర్వాత పోలీసుల చేతిలో ఇబ్బంది పడాల్సి వస్తుంది అని హెచ్చరించారు. సమావేశంలో హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులు, మహిళా పోలీస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ గెస్ట్ హౌస్ లను ఆకస్మిక తనిఖీలు చేసిన పోలీస్ లు



అగ్ని న్యూస్, ఒంగోలు (సెప్టెంబర్ 3): జిల్లాలో చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలా పాల కట్టడే లక్ష్యంగా జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు నగర, కొత్త పట్నం పియస్ పరిధిలో ఉన్న ప్రైవేట్ గెస్ట్ హౌస్ లను పోలీసు అధికారులు సిబ్బం ది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గెస్ట్ హౌ స్‌కి వచ్చే వారి యొక్క పూర్తి వివరాలను నమోదు చేసే రిజిస్టర్, రూమ్స్ మరియు సీసీ కెమెరాలు పనితీరు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అధికారులు గెస్ట్ హౌస్ లకు ఇతర ప్రదేశాల నుంచి వచ్చే వారి యొక్క వివరాలను రిజిస్టర్ లో నమోదు పరచా లని, వారి యొక్క ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు తీసుకోవాలని, గెస్ట్ హౌస్ లో ఎలాం టి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన యాజమాన్యం వారిపై మరియు అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా అనుమానితవ్యక్తులుగా అనిపిస్తే వెంటనే స్థానిక పోలీసుల కు లేక డయల్ 112 కు సమాచారంఅందించాలని పోలీసు అధికారులు సూచించారు.



## పాఠశాల కు ఆటోమేటిక్ బెల్ బహుకరణ



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (సెప్టెంబర్ 3) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామసముద్రం నందు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేసి బదిలీపై వెళ్లిన శాఖమూరి శ్రీనివాసరావు పాఠశాలకు ఆటోమేటిక్ బెల్ బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శాఖమూరి కి ధన్యవాదాలు తెలిపారు.

## వినాయక మండలాలకు అనుమతి తప్పనిసరి




### - ఎస్ఐ మాధవరావు

అగ్ని న్యూస్,కొనకనమిట్ల( సెప్టెంబర్ 3) : వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలకి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కొనకనమిట్ల ఎస్సై ఎ. మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఎటువంటి రాగ ద్వేషాలకి తావివ్వకుండా చూసుకోవాలని,సంతోషకర వాతావరణంలో పండుగ జరుపుకోవాలని మాధవరావు ఆకాంక్షించారు.

## వ్యక్తి పై దాడి - ఉద్రిక్తత



అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 3) : పట్టణంలోని చిన్న మసీదులో మౌజన్ గా పని చేసే నూరి అనే వ్యక్తిపై దాడి జరిగింది. పట్టణానికి చెందిన ఎంఆర్కే బాష అతని కుమారులు దౌర్జన్యంగా ఇంటి మీద దాడి చేసి తనను కొట్టి తీవ్రంగా గాయ పరిచారని బాధితుడు తెలిపారు. తలకు బలమైన గాయాలు అయ్యాయి.కాగా వ్యక్తి పై దాడికి గల కారణాలు తెలియరాలేదు. దాడితో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)